



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 123 | ది. 15-8-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 123 | Date : 15-8-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# తాగు నీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత

- వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సీటి సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార-జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు.



**డేటా సెంటర్లకు 3.5 టీఎంసీల నీరు చాలు..** డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

# అభివృద్ధి, సంక్షేమ ప్రదాత మన వసంత

- మైలవరం నియోజకవర్గంలో రూ.190 కోట్లకు పైగా అభివృద్ధి పనులు
- రోడ్లు, తాగునీరు, సాగునీరు, గ్రామీణ మౌలిక వసతులు, ఆరోగ్య రంగాలకు పెద్దపీట
- సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీల ద్వారా వైద్య సహాయం.



**మైలవరం,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** అభివృద్ధి, సంక్షేమ ప్రదాత మన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారి సారథ్యంలో నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతుండగా, అదే స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. మైలవరం నియోజకవర్గంలో గ్రామీణాభివృద్ధి, రహదారులు, సాగునీటి వసతులు, తాగునీటి సరఫరా, ఆరోగ్య సేవల విస్తరణకు ప్రభుత్వం భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రోడ్లు-భవనాలు, ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా రూ.190 కోట్లకు పైగా విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. అదేవిధంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీల ద్వారా వేలాది మంది పేదలకు వైద్య సహాయం అందుతోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద పల్లెపండుగ-1, పల్లెపండుగ-2, అదనపు పనులతో కలిపి మొత్తం 277 పనులకు రూ.42.49 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో 57.13 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించగా, మరో 2 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోంది. ఏపీఆర్ఆర్ఎస్పీ (APRRSP) కింద 8 రహదారుల అభివృద్ధికి రూ.11.44 కోట్లు మంజూరై టెండర్ల దశలో ఉన్నాయి. మరో రెండు రహదారులు రూ.3 కోట్ల వ్యయంతో పూర్తి చేశారు. ఇందులో మర్సుమిల్లి తండా రహదారికి రూ.1.68 కోట్లు, కుంటముక్కల రహదారికి రూ.1.32 కోట్లు వెచ్చించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) కింద కొత్తరెడ్డిగూడెం--కునపరాజుపర్వ మార్గంలో రూ.3 కోట్లతో రెండు వంతెనల నిర్మాణం జరుగుతోంది. గ్రామ ఆరోగ్య సేవల బలోపేతానికి 29 గ్రామ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.9.35 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి. డీఎంఎఫ్ నిధులతో 29 పనులకు రూ.7.32 కోట్లు వెచ్చిస్తుండగా, మరో 50 పనులకు రూ.13 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.26.59 కోట్లతో పలు ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. నూజివీడు--మైలవరం రహదారికి రూ.14.89 కోట్లు, విజయవాడ--విస్సన్నపేట రహదారికి రూ.8.90 కోట్లు, గడ్డమనుగు బైపాస్‌కు రూ.80 లక్షలు, ఇతర రహదారుల మరమ్మతులకు రూ.2 కోట్లు కేటాయించారు. అలాగే ఇబ్రహీం పట్నం--ఏ.కొండూరు రహదారిలో జి.కొండూరు, మైలవరం గ్రామాల పరిధిలో 5.22 కిలోమీటర్ల అభివృద్ధి పనులకు రూ.3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ ద్వారా 41 వరద మరమ్మతుల పనులకు రూ.32.91 కోట్లు, 27 నిర్వహణ పనులకు రూ.1 కోటి వ్యయంతో పనులు కొనసాగుతున్నాయి. 2026--27 సంవత్సరానికి మేజర్, మైనర్, ఎన్ఎస్పీ కాలువల నిర్వహణ కోసం 40 పనులకు రూ.3.55 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ద్వారా వివిధ పథకాల కింద 191 పనులకు రూ.67.17 కోట్లు మంజూరయ్యాయి. జల్ జీవన్ మిషన్, జిల్లా మైనింగ్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ట్రైబల్ సబ్‌ప్లాన్, ప్రత్యేక మరమ్మతులు, సీపీడబ్ల్యూఎస్, అంగన్‌వాడీల్లో తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. అదేవిధంగా పేదలకు వైద్య సహాయం అందించడంలోనూ మైలవరం నియోజకవర్గం ముందంజలో ఉంది. ఆరోగ్యశ్రీ పరిధిలో 1,776 మంది, సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీల ద్వారా 517 మంది, మొత్తం 2,293 మంది లబ్ధిదారులకు రూ.19.65 కోట్ల ఆర్థిక సహాయం మంజూరైంది. ఇందులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో రూ.10.48 కోట్లు, ఎల్ఓసీల రూపంలో రూ.9.16 కోట్లు అందాయి. మొత్తంగా మైలవరం నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, సాగునీటి వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, గ్రామీణ ఆరోగ్య సేవల బలోపేతం, పేదలకు వైద్య సహాయం వంటి రంగాల్లో ప్రభుత్వం విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోంది.

**మైలవరం మండలంలో రూ.116.81 కోట్ల సంక్షేమ ఫలాలు**

**9,406 మందికి పెన్షన్లు.. 9,118 మందికి తల్లికి వందనం.. 7,342 మంది రైతులకు అన్నదాత సుఖీభవ.. 354 మంది ఆటో డ్రైవర్లకు చేయూత**

మైలవరం మండలంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుస్తున్నాయి. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్లు--మ్యాక్సీక్యాబ్ డ్రైవర్లకు సేవలో పథకాల ద్వారా ఇప్పటివరకు రూ.116.81 కోట్ల ఆర్థిక సహాయం అందింది. ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి అర్హ కుటుంబానికి చేరవేస్తూ సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తోందని అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మైలవరం మండలంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో 9,406 మంది లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు అందుతున్నాయి. 2024 జూన్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు 22 నెలల కాలంలో రూ.89.74 కోట్ల పెన్షన్ సాయం పంపిణీ చేశారు. ప్రతి నెలా సగటున రూ.4.06 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ అవుతున్నాయి. 'తల్లికి వందనం' పథకం ద్వారా మండలంలోని 9,118 మంది లబ్ధిదారులకు రూ.11.85 కోట్ల ఆర్థిక సహాయం అందింది. ఈ పథకం ద్వారా తల్లులకు ప్రభుత్వం నేరుగా ఆర్థిక చేయూత అందించి కుటుంబాల ఆర్థిక భారం తగ్గిస్తోంది. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద 7,342 మంది రైతులకు మూడు విడతల్లో రూ.14.68 కోట్ల సాయం జమ చేశారు. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఆటో డ్రైవర్లు, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్ల సేవలో పథకం కింద 354 మంది లబ్ధిదారులకు రూ.53.10 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. వృత్తిపరంగా జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు ఈ పథకం ద్వారా ఊరట లభిస్తోంది. సచివాలయాల వారీగా పరిశీలిస్తే చంద్రాల, పుల్లూరు-2, మోర్సుమిల్లి, చంద్రగూడెం-1, పొందుగల వంటి ప్రాంతాల్లో అత్యధికంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నారు. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల సేవలో పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మొత్తంగా మైలవరం మండలంలోని నాలుగు ప్రధాన సంక్షేమ పథకాల ద్వారా 11,68,11,300 రూపాయలు (రూ.116.81 కోట్లు) నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. అభివృద్ధి, సంక్షేమ ప్రదాతగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అనుక్షణం మైలవరం నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.




# ఏపీలో మున్సిపల్ ఎన్నికలు - మంత్రి నారాయణ కీలక ప్రకటన

**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేస్తోంది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించే దిశగా ఏర్పా ట్లు జరుగుతున్నాయి. తాజాగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేసిన ప్రకటనతో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత స్పష్టత వచ్చింది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

**విలీన గ్రామాలే ప్రధాన సమస్య..** కొన్ని మున్సిపాలిటీల్లో గ్రామాలను పురపాలక సంస్థల్లో విలీనం చేయడంపై న్యాయపరమైన వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉండటంతో గతంలో కొన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేకపోయారు. ముఖ్యంగా విలీన గ్రామాలను ఎన్నికల్లో భాగం చేయాలా? లేక మినహాయించాలా? అనే అంశంపై న్యాయపరమైన చిక్కులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం మాత్రం ఈ సమస్యలను పరిష్కరించి, సాధ్యమైనంత వరకు అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం.










# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే





**మైలవరం,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, చిన్న వయసు నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు.ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మైలవరం లోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శుక్రవారం తిలకించారు.ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను కలిసి వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మొత్తం 24 జట్లు పాల్గొనగా, లీగ్ దశ ముగిసే సమయానికి నాలుగు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధించా యి. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రీడా వేదికలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు తమలోని ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# లంకలకలవగుంటలో ఇంటింటికీ టీడీపీ



**పెడన,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** పెడన మండలం లంకలకలగుంట గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికీ కూటమి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నాను. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో అర్జా నగేష్నలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ కట్టా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరంగా ర్యాలీ



**కృత్తివెన్ను,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం "ఘర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు తిరంగా ర్యాలీ" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ 80 వ స్వాతంత్ర దినోత్సవం, వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలంతా సమైక్యతగా ఉండాలని జాతీయ జెండా పట్ల జాతీయ గీతం పట్ల గౌరవం కలిగి ఉండాలని అన్నారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ గ్రామ పెద్దలు పెదసింగు రామాంజనేయులు,బొడ్డు సోమరాజు,తమ్ము సుబ్బారావు ఉపాధ్యాయులు యేసు పాదం, మురళీకృష్ణ ప్రభ త్రివేణి దుర్గా జ్యోతి పూర్ణచంద్రరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఫ్లట్టర్ వర్క్‌షాప్





**మైలవరం,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 5 రోజుల 'యూజర్ ఇంటర్‌ఫేస్ డిజైన్ యూజింగ్ ఫ్లట్టర్' (User Interface Design using Flutter) వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది.ఆగస్టు 10వ తేదీ సోమవారం ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమం, విద్యార్థులకు మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ లో అధునాతన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడంలో విజయవంతమైంది.

**ముగింపు మరియు ప్రయోజనాలు:** ఐదు రోజుల పాటు సాగిన ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు ఫ్లట్టర్ టెక్నాలజీ ఉపయోగించి, ఒకే కోడ్‌తో ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌ల కోసం అప్లికేషన్లను రూపొందించడంపై ప్రత్యక్ష శిక్షణ (Hands-on training) పొందారు.సి2సి సొల్యూషన్స్ (C2C Solutions) డైరెక్టర్ ఎస్.రాజేంద్ర ప్రసాద్ మరియు జిజిషా (Jigishah) ట్రైనర్లు, మొబైల్ అప్లికేషన్ రూపకల్పనలో తాజా మెళకువలను మరియు ఇండస్ట్రీ ప్రమాణాలను విద్యార్థులకు వివరించారు.

**UI డిజైనింగ్ నైపుణ్యాలు:** ఇండస్ట్రీకి అవసరమైన ఆధునిక యూజర్ ఇంటర్‌ఫేస్ (UI) డిజైనింగ్ మెళకువలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు సృజనాత్మక మైన అప్లికేషన్లను తయారు చేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చు.

**కార్యక్రమ విశేషాలు:** ఈ వర్క్‌షాప్ విజయవంతానికి కళాశాల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం హెచ్‌ఓడీ డా.డి. రత్న కిషోర్, ఐటి ఇన్‌చార్జ్ హెచ్‌ఓడీ డా.ఎస్. నాగంజనేయులు మరియు ప్రొఫెసర్ డా. బి.ఎస్.ఆర్. తమ అభినందనలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులను అకడమిక్ స్థాయి నుంచి ఇండస్ట్రీ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.

**హెచ్‌ఓడీ సందేశం - ఫ్లట్టర్ వర్క్‌షాప్ ప్రయోజనాలు:** ఈ సందర్భంగా హెచ్‌ఓడి డా.డి.రత్న కిషోర్ ఫ్లట్టర్ వర్క్‌షాప్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ క్రింది ప్రయోజనాలను తెలిపారు

**క్రాస్-ప్లాట్‌ఫారమ్ డెవలప్‌మెంట్:** ఫ్లట్టర్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా విద్యార్థులు ఒకే కోడ్‌తో ఆండ్రాయిడ్ (Android) మరియు ఐఓఎస్ (iOS) వంటి వివిధ ప్లాట్‌ఫారమ్‌ల కోసం అప్లికేషన్లను సమర్థవంతంగా రూపొందించవచ్చు.

**కెరీర్ అవకాశాలు:** ప్రస్తుత సాఫ్ట్‌వేర్ రంగంలో మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌కు ఉన్న డిమాండ్ దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు ఈ నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా మంచి కెరీర్ అవకాశాలను పొందవచ్చు.ఈ వర్క్‌షాప్ విజయవంతంగా కొనసాగేందుకు సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎం.విజయ్ కుమార్ మరియు సి.హెచ్. పూర్ణ వెంకట శ్రీనివాసరావు సమన్వయకర్తలుగా వ్యవహరించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముగింపు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

# జంట హత్య కేసులను చాకచక్యంగా చేదించిన పోలీస్ అధికారులను అభినందించిన ఏలూరు రేంజ్ ఐజి. కృష్ణా జిల్లా ఎస్పీ....





**కృత్తివెన్ను,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం జంట హత్య కేసులు చేదించిన పోలీస్ అధికారులకు ఉత్తమ అవార్డులు ప్రశంసా పత్రం అందుకున్న పోలీసు అధికారులు కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెం గ్రామంలో జరిగిన డబుల్ మర్డర్ కేసులో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి కేసును అనేక కోణాల్లో దర్యాప్తు చేసి చేదించిన అధికారులు పెడన ఇన్స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ కృత్తివెన్ను ఎ స్ ఐ పైడిబాబు ఈ కేసులు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు చకచక్యంగా వ్యవహరించి కేసును చేదించారుకానిస్టేబుల్ లు సత్యనారాయణ చందు బాల సుబ్రమణ్యం కుమార స్వామి హరిబాబు వెంకన్న లను అభినందించిన ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ ఐపిఎస్ మరియు కృష్ణాజిల్లా ఎస్పీ వాసన విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ చేతుల మీదగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు

# మొక్కలు నాటడం,పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై యువతలో అవగాహన పెంపొందించేందుకు



**కిర్లంపూడి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో మైభారత్--నిర్వహిస్తున్న స్వేచ్ఛత పఖ్వాడా --2026 కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం 10 గంటలకు శ్రీ కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు గారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు శరకణం రాజబాబు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు, యువతకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం, ఆరోగ్యకరమైన జీవన విధానం పై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, తడి-పొడి వ్యర్థాలను వేరు చేయడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అంశాలపై వివరించారు. క్లీన్ ఇండియా-గ్రీన్ ఇండియా-హెల్తీ ఇండియా. సందేశం తో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంలో కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఉదయ్ కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ మారిశెట్టి రమణ, అగ్రికల్చర్ స్కూల్ టీచర్, సురేష్, శ్రీను, రాజు, శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కాకినాడను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**కాకినాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** నగరాన్ని పచ్చదనంతో నింపి గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతున్నట్లు కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మొక్కల పెంపకంతో పచ్చదనం పెరగడంతో పాటు స్వచ్ఛమైన గాలి అందుబాటులోకి వచ్చి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సాధారణ మొక్కలతో పాటు ఔషధ మొక్కలను కూడా పెంచుతున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను పశువులు తినకుండా వాటి యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మొక్కల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ మొక్కలను కాపాడాలని కోరారు. కాకినాడను పచ్చగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ ఏ.డి. శ్రీనివాసరావు, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, కూటమి నాయకులు, 46వ వార్డు ఇన్‌చార్జ్ పెన్నమరెడ్డి బుజ్జి, అంకమరెడ్డి రామానాయుడు, తోట శ్రీనివాస్, బోలోజు ఉమామహేశ్వరరావు, అగ్రహారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు



**నూజివీడు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో వివిధ రకాల పండ్ల, పుష్పించే మరియు నీడనిచ్చే మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ, వాటి ఎదుగుదలకు అవసరమైన నీరు మరియు ఇతర సంరక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. మస్తానయ్య వెల్లడించారు.

# నేడు కాగిత వెంకట్రావు కళా వేదిక ప్రారంభం...




**కృత్తివెన్ను,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలోని చిన గొల్లపాలెం పంచాయతీ పరిధిలో రాళ్లరేవు హై స్కూల్ నందు శనివారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ పెడన శాసన సభ్యులు మాజీ చీఫ్ విప్ స్వర్గీయ కాగిత వెంకట్రావు పేరు మీదా ఏర్పడిన కళా వేదికను అయన తనయుడు ప్రస్తుత పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ మహా కూటమి నాయకులతో కలిసి ప్రారంభించటం జరుగుతుంది అని ఈ కార్యక్రమంకు పెడన నియోజకవర్గం కూటమి నాయకులు దివంగత మహానేత కాగిత వెంకట్రావు అభిమానులు శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ యువసేన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు అవ్వాలని కృత్తివెన్ను మండల టీడీపీ ఉపాధ్యక్షులు సూరగాని బ్రహ్మం మల్లువోలు హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు

# భక్తిశ్రద్ధలతో శిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన**



**మల్కాజిగిరి, ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి):** షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో గల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఆలయంలో దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసచారి, కుమార్, బబ్లు, సాయి, సుశాంత్, అలేఖ్యలు పాల్గొని పూజలు నిర్వహించారు.

# భూములు కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికి పోవు.

**- పి.ఏ.సి. చైర్మన్ గాంధీ కి సీఎం రేవంత్ రెడ్డి హామీ.**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు గోకుల్ ఫ్లాట్స్,ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్, మహేంద్ర అశ్విత అపార్ట్మెంట్స్, సైప్రస్ ఫామ్ విల్లాస్‌లో ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేపట్టాలని పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారు.22-ఏ జాబితాలో ఉన్న భూముల సర్వే నంబర్లకు బై-నంబర్లు కేటాయించి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కోర్టు వివాదాల్లో ఉన్న భూములను మినహాయించి మిగిలిన వాటికి బై-నంబర్లు కేటాయిస్తామని తెలిపారు."భూములు కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని సీఎం భరోసా ఇచ్చారు. ఆయా అపార్ట్మెంట్లు, విల్లాల రిజిస్ట్రేషన్ల సమస్యలపైనా సానుకూలంగా స్పందించినట్లు గాంధీ తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తి భావాన్ని చాటుదాం.

**ప్రజలకు బిజెపి నాయకుల పిలుపు**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 14 (వార్తాప్రభ):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్‌లో శుక్రవారం భారీ పాదయాత్ర నిర్వహించారు.డివిజన్ అధ్యక్షుడు ఆకు లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ నేతృత్వంలో పాదయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, వసంత్ కుమార్ యాదవ్, ఆర్. నాగేశ్వర్ గౌడ్, కే. మనోహర్, కే. రాఘవేంద్రరావు, రాజశేఖర్, జిల్లా నాయకులు అనిల్ గౌడ్, విజేందర్ సింగ్, కుమారస్వామి, రత్నకుమార్, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఆకుల మహేష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, రాజేష్ గౌడ్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యకర్తలు,యువ నాయకులు, దేశభక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఇంటెలిజెన్స్ ఎస్పీ జగదీశ్వర్‌రెడ్డికి 'రాష్ట్రపతి పోలీస్ పతకం'

**అభినందించిన ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి విజయ్‌కుమార్**



**హైదరాబాద్ :ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ రేగట్టే జగదీశ్వర్‌రెడ్డికి సేవలకుగానూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మక 'రాష్ట్రపతి పోలీస్ పతకం' (పిపిఎం) ప్రకటించింది. ఇంటెలిజెన్స్ వంటి కీలక విభాగంలో సుదీర్ఘ కాలంగా ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది.రేగట్టే గోపాల్‌రెడ్డి కుమారుడైన జగదీశ్వర్‌రెడ్డి 1969 జూన్ 10న జన్మించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇంటెలిజెన్స్ పొలిటికల్ విభాగంలో ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పోలీస్ శాఖలో తన సర్వీసు కాలంలో విధినిర్వహణలో ప్రదర్శించిన నిబద్ధత, వృత్తి నైపుణ్యానికిగానూ ఆయన గతంలోనూ అనేక పురస్కారాలు అందుకున్నారు. 2005లో కఠిన సేవా పతకం, 2009లో ఉత్తమ సేవా పతకం, 2011లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2014లో ఆంతరిక్ సురక్ష పతకం, 2017లో ఇండియన్ పోలీస్ మెడల్, 2021లో మహోన్నత సేవా పతకాలను స్వీకరించారు. అంతేకాకుండా 2006లో ఓ ఉగ్రవాదిని బంధించడంలో చూపిన ప్రతిభకుగానూ సీబీఐ నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు.వీటితో పాటు ఆయన సర్వీసు రికార్డులో ఉత్తమ పనితీరుకుగానూ 85 కమెండేషన్ ఎంట్రీలు, 8 ప్రశంసా పత్రాలు, 2 ప్రత్యేక కమెండేషన్లు నమోదయ్యాయి. రాష్ట్రపతి పోలీస్ పతకానికి ఎంపికైన ఎస్పీ జగదీశ్వర్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి విజయ్‌కుమార్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు అభినందించారు. పోలీస్ శాఖకు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు.

# శాస్త్రీయపద్ధతిలో యుద్ధప్రాతిపదికన జవహర్ నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా మూసివేయాలి

**● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి. ఆగస్టు-24 తర్వాత డివిజన్ల వారిగా కమిటీల నిర్మాణం చేపట్టి, ప్రకృతి నియమాలు, ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఇకమీదట ప్రజాక్షేత్రంలో ఉంటామని మాజీ కార్పొరేటర్ల ఉద్ఘాటన ● డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన మాజీ ప్రజా ప్రతినిధుల సమావేశం.**





**జవహర్ నగర్, ఆగస్టు 14:(వార్తా ప్రభ)**ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కులో బాగంగా కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీలో ఉన్న రాంకీ చెత్త డంపింగ్ యార్డును యుద్ధ ప్రాతిపదికన శాస్త్రీయపద్ధతిలో వెంటనే శాశ్వత మూసివేతకు తగిన చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. 2026, ఆగస్టు-14, శుక్రవారం రోజు, ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవనంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన మాజీ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్, డిప్యూటీ మేయర్ శాంతి కొటేష్ గౌడ్, రెడ్డిశెట్టి శ్రీనివాస్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటిలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన ప్రతినిధులను అభినందిస్తూ తమ సంపూర్ణ నైతిక మద్దతు ప్రకటించారు. ఇప్పటికిప్పుడే డంపింగ్ యార్డు తొలగింపు సాధ్యం కాకపోయినప్పటికి, హైదరాబాద్ నలుమూలల నాలుగు ప్రాంతాల్లో ప్రత్యమ్నాయ స్థలాలను కేటాయించి, జవహర్ నగర్ నుండి డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించే ప్రక్రియను చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి వ్యాఖ్యానించారు. డంపింగ్ యార్డు సమస్యపై మల్కాజిగిరి ఎం.పి. ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు స్థానిక డిసిసి కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో యాంటి డంపింగ్ యార్డు దమ్మాయిగూడ జేఏసీ నేతలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన సందర్భంలో డంపింగ్ యార్డు ఎత్తివేతకై ఈటేల రాజేందర్ నాయకత్వాన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఇప్పటికైన ఈటేల రాజేందర్, చామకూర మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్ లు విస్తృతస్థాయిలో మరోసారి అఖిలపక్ష సమావేశాన్ని అధికార పూర్వకంగా నిర్వహించి, ప్రజాభిప్రాయ నివేదికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళేలా చూడాలని వారు ఈసందర్భంగా మనవి చేశారు. గత 20-25 సంవత్సరాలుగా డంపింగ్ యార్డు తగిన నష్టపరిహారం కూడా ఇప్పించేలా చూడాలని సూచించారు. తక్షణం మృత్యు కూపాలుగా మారిన చెరువులు, కుంటల సంరక్షణ మరియు ఇతర మౌలిక అవసరాల కొరకు తగిన నిధులు కూడ రాంకీ నుండే రాబట్టాలని తీర్మానించారు. ప్రకృతి నియమాల ఆధారంగా జీవించాల్సిన ప్రాణకోటి మనుగడ ప్రమాదంలో ఉన్నప్పుడు తమకు అధికారం, పదవులు ఉన్న, లేకున్న ప్రజా క్షేత్రంలోనే ఉంటామని, తమ సామాజిక బాధ్యతలో బాగంగా ఈనెల 23, 24 న జరిగే మహంకాళి అమ్మవారి బోనాల జాతర తర్వాత డివిజన్ల వారిగా కమిటీల నిర్మాణాలు చేపట్టి, జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకు నిరంతరం శ్రమిస్తున్న డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటికి ప్రాణ వాయువు గా ఉండి, వెన్నంటి నిలుస్తామని మాజీ కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, గౌడుగు వేణు, ఏ.సుబ్రహ్మణ్యం, ఎం.రాజ్ కుమార్, జమాల్ పూర్ నవీన్, ఎం.వెంకటేష్, జి.సాయికుమార్, పల్లపు రవి, ఎస్.మహేందర్ రెడ్డి, డి.సతీష్, పి.బాబు, గండి రాంచందర్, కుతాడి శ్రీకాంత్, బి.సతీష్ గౌడ్, బల్లి శ్రీనివాస్, అల్లూరి సంగీత రాజశేకర్ ఉద్ఘాటించారు. ఈ సభలో ఐ.ఎఫ్.టి.యు. మరియు కమిటీ కోశాధికారి శివబాబు, గౌరవ సలహాదారులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా గౌడ్, బీఆర్ఎస్ ఆలూరి రాజశేఖర్, సిపిఎం శివన్నారాయణ, టియుసిఐ వి.ప్రవీణ్, పిఓడబ్ల్యు(విముక్తి) గడిపే సునీత, సిఎంఎస్ జయ, మాజీ ఎంపిటిసీ ప్రజాప్రతినిధి ఏ.విజయరాయ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసర ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన పర్యావరణ విధ్వంసం, ప్రశ్నార్థకంగా మార్చిన మానవ, జీవరాశుల మనుగడ తీవ్ర ప్రమాదంలోకి నెట్టివేసిన ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత మంచినీటి సరఫరా, వైద్యం అందించేందుకు మరియు భూమిని, నీటిని శుద్ధి చేయడానికి రాంకీ సంస్థ నుండే ప్రభుత్వం నిధులను రాబట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డంపింగ్ ప్రభావం వలన రాంకీ సంస్థ చేపట్టిన ప్రాకృతిక నియమాల ఉల్లంఘన వలన ప్రభావిత ప్రాంతాల్లో మరణించిన వారందరివి కూడ అసహజ మరణాలుగా గుర్తించి,

# రాగం సుజాత యాదవ్ కు ఘనంగా అశ్రు నివాళులు అర్పించిన జన సముద్రం







**శేరిలింగంపల్లి,ఆగస్టు 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి: రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్‌పర్సన్,ప్రముఖ సామాజిక సేవకురాలు రాగం సుజాత యాదవ్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆమె మృతితో మహిళలు, అభిమానులు,వివిధ వర్గాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్‌స్టన్‌లోని స్వగృహానికి భౌతికకాయాన్ని తరలించడంతో కడసారి చూపు కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.మహిళలు, యువత, కార్యకర్తలు కన్నీటి నివాళులర్పించారు.పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్,మాధవరం కృష్ణారావు, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, భిక్షపతి యాదవ్, బీసీ, అఖిల భారత యాదవ మహాసభ ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు, నాయకులు తదితరులు సుజాత యాదవ్ భౌతికకాయానికి నివాళులర్పించారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, మహిళా సాధికారత కోసం సుజాత యాదవ్ చేసిన సేవలను పలువురు కొనియాడారు.ఆమె మృతి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 22 నుండి 26 వరకు ఐదు రోజుల పాటు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ**



**మల్కాజిగిరి :ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి శనివారం నుంచి శ్రావణ శుద్ధ చతుర్దశి బుధవారం వరకు 22ఆగస్టు 2026 నుండి 26 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 22వ తేదీ శనివారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్వీక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును.23 వ తేదీ ఆదివారం గరుడ హోమం 24వ తేదీ సోమవారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 25వ తేదీ మంగళవారం సుదర్శన హోమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్టి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలు.26వ తేదీ బుధవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించబడును.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ , రాందాస్ సంతోష్ మాజీ సభ్యులు హేమంత్ కుమార్ ,గణేష్ (కన్నా)రవీంద్ర రెడ్డి, భక్తులు జి వి గాంధీ, కృష్ణ రెడ్డి, జీడి సంపత్, ఎస్ రాజు, వెంకటా చారి, సూర్య కుమారి , రమేష్,శారద ,తదితరులు పాల్గొన్నారు. గరుడ హోమం ఈ ఆలయంలో చాలా విశేషం సంతానం లేని వారు ఇక్కడ గరుడ హోమం పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది.కళ్యాణోత్సవం సేవా ఎంతో ప్రత్యేకత సంతరించుకున్నది ,కావునా భక్తులందరూ బ్రహ్మోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**మారుతి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు**



**కోదూరు, ఆగస్టు 14 (వార్తా ప్రభ):**విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోదూరు మారుతి కళాశాల ప్రిన్సిపల్ జేవిఎస్ఎస్ మూర్తి అన్నారు. శుక్రవారం మారుతి కళాశాల ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయం నుంచే భవిష్యత్తులో ఏం ఏమి అవ్వాలలో ఏ ఉద్యోగం సాధించాలనో ఒక ప్రణాళిక రూపొందించుకుంటేనే భవిష్యత్తులో మనం అనుకున్న లక్ష్యానికి చేరగలమని అన్నారు.అనంతరం గత ఏడాది కళాశాలలో మండల స్థాయి ర్యాంకు జిల్లా ర్యాంకు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపల్ ను పూలదండలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# బోయినపల్లి - మేడ్చల్ ఫ్లై ఓవర్ పనులను తక్షణమే పునఃప్రారంభించాలి

**నిలిచిపోయిన ప్రాజెక్ట్ పనులతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు**
**కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోతే వారం రోజుల్లో భారీ ధర్నా: కుత్బుల్లాపూర్ నేతల హెచ్చరిక**




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14, (వార్తాప్రభ) :** బోయినపల్లి నుండి కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు నిత్యం ఎదురవుతున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ సమస్యను అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సుమారు 15 కిలోమీటర్ల మేర ఫ్లై ఓవర్ నిర్మాకు శ్రీకారం చుట్టారు. సుమారు 700 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరైన ఈ ప్రాజెక్ట్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగి, పనులు కూడా శరవేగంగా సాగాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 750 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఈ ఫ్లై ఓవర్ ప్రాజెక్ట్ పనులు పూర్తిగా నిలిచిపోయాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణాలు అర్ధంతరంగా ఆగడంతో ఈ మార్గంలో ప్రయాణించే స్కూల్, కాలేజ్ బస్సులు, ఐటీ ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై పనులు నిలిచిపోవడంతో రోజుకొక ప్రమాదం జరుగుతోందని, అనేకమంది విద్యార్థులు, ప్రయాణికులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి ఇన్ఫ్రా కంపెనీపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు లేవని కేంద్రానికి లేఖ రాసిన సదరు సంస్థ ఇప్పటివరకు చేపట్టిన వంతెనల నిర్మాణ క్వాలిటీ (నాణ్యత) పై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత సంస్థను తొలగించి నూతన కాంట్రాక్టర్‌ను నియమించి పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వీడి తక్షణమే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను ప్రారంభించాలని, లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజలను సమాయత్తం చేసి వారం, పది రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపట్టి నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

# మల్కాజిగిరి కమిషనరేట్‌లో తొలిసారిగా మహిళా పోలీస్ బ్యాండ్ బృందం




**హైదరాబాద్, ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ పోలీస్ శాఖలో తొలిసారిగా మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ బ్యాండ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. మహిళా పోలీస్ సిబ్బంది ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం, ఆత్మవిశ్వాసానికి ఈ బృందం ప్రతీకగా నిలిచింది.బృందానికి మూడు రకాల ప్రత్యేక యూనిఫామ్‌లతో పాటు అవసరమైన బ్యాండ్ వాయిద్యాలను అందించారు. అధికారిక కార్యక్రమాలు, వేడుకలు, పరేడ్‌లలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా సెరిమోనియల్ బ్లాక్ అండ్ వైట్ యూనిఫామ్‌ను కూడా అందించారు.మహిళా పోలీస్ బ్యాండ్ బృందానికి సెరిమోనియల్ పరేడ్‌లు, పోలీస్ కార్యక్రమాలు, ప్రభుత్వ మరియు పౌర కార్యక్రమాలు, అధికారిక వేడుకల్లో ప్రదర్శనలు ఇచ్చేలా ప్రత్యేక శిక్షణ అందించారు. హిందీ, తెలుగు, వెస్ట్రన్ పాటలతో పాటు వివిధ బ్యాండ్ కంపోజిషన్లలోనూ శిక్షణ పొందారు.సాక్సోఫోన్, ట్రంపెట్, బాస్ డ్రమ్, సైడ్ డ్రమ్ తదితర వాయిద్యాలను వాయించడంలోనూ సిబ్బంది శిక్షణ పొందారు.కార్యక్రమంలో మహిళా పోలీస్ బ్యాండ్ దేశభక్తి గీతాలను ఆలపిస్తూ ఆకట్టుకునే సంగీత ప్రదర్శన ఇచ్చింది. వారి ప్రతిభను కార్యక్రమానికి హాజరైన అధికారులు, సిబ్బంది అభినందించారు.

**83 మంది పోలీస్ అధికారులకు పతకాలు**

కార్యక్రమం అనంతరం మల్కాజిగిరి కమిషనర్ వివిధ ర్యాంకులకు చెందిన 83 మంది పోలీస్ అధికారులను సత్కరించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహోన్నత పథకం, ఉత్తమ సేవా పథకం, సేవా పథకం అవార్డులకు ఎంపికైన అధికారులకు ఈ సందర్భంగా పతకాలు అందజేశారు.మల్కాజిగిరి కమిషనరేట్‌లో మహిళా పోలీస్ బ్యాండ్ ఏర్పాటు తెలంగాణ పోలీస్ శాఖలో మహిళా సాధికారతకు మరో ముందడుగుగా నిలిచింది. కొత్త గుర్తింపు.. కొత్త ప్రారంభం.. మహిళా సాధికారతలో మరో మైలురాయిగా ఈ బృందం నిలిచింది.

# ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం

**పతాకావిష్కరణలో పాల్గొననున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

**ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఐ.ఎ.ఎస్. పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్.**

**ఆకట్టుకున్న పోలీస్ బైక్ విన్యాసాలు**





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 14:(వార్త ప్రభ ప్రతినిధి )**ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ మాక్ రిహార్సల్స్‌ను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఐ.ఏ.ఎస్, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్.గార్లు పరిశీలించారు.పెరేడ్ వాహనంలో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ గార్లు రిహార్సల్స్‌ను ఆసాంతం పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం, పోలీస్ బైక్ విన్యాసాల ప్రదర్శన, పోలీస్ పెరేడ్, వందన స్వీకరణ, వివిధ ప్రభుత్వ శాఖల పెరేడ్ తదితర కార్యక్రమాలను వీక్షించారు.ప్రదర్శనల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత క్రమశిక్షణతో, ఆకట్టుకునే రీతిలో నిర్వహించేలా తుది ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్రస్థాయి వేడుకలను తలపించేలా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15న నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా శకటాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించే శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చెప్పారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ బైక్ విన్యాసాలు, డ్రమ్స్ ప్రదర్శనలు, వివిధ శాఖల పెరేడ్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని, ఐక్యతా భావాన్ని చాటాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, అతిథులు పోలీస్ అధికారులు, సిబ్బంది సూచనలను పాటించి సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలకు సంబంధించి పోలీసుల సూచనలను పాటించడం ద్వారా వేడుకలు సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యాన్ చంద్ర ఐ.ఏ.ఎస్.గారు, డి.సి.పి.లు డా.కె తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్., శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్., జి.రామ కృష్ణ , ఏ.ఆర్. ఏ.డి.సి.పి. శ్రీ ఎన్.వి.రమణ , నార్త్ ఏ.సి.పి. సత్యానందంగరు,ఎ.ఆర్.ఏ.సి.పి. శ్రీ ప్రేమ కుమార్ మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై కిమ్స్ చక్ర ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**గుంటూరు ఆగష్టు 14 ( వార్తాప్రభ ప్రతినిధి ):-** సాఫీగా బ్రతుకు బండిని కొనసాగిస్తున్న నిజజీవిత మందు మనిషికి విధి ధిక్కరించి ఉన్నఫళంగా ఆరోగ్యంపై కాటేసి అనారోగ్యపాలై వైద్యోనారాయణ హరి అంటూ నీరసించిన బిక్కమొహాలతో కుటుంబ సమేతంగా లబోదిబోమని కొట్టుమిట్టాడుతున్న తరుణమందు కిమ్స్ చక్ర ఆసుపత్రి వైద్యులు తక్కెళ్లపాడు వారి ఆధ్వర్యంలో ఆర్.యం.పి, పి.యం.పి, వైద్యులతో పాటు పట్టణ మరియు గ్రామీణ వైద్యుల ఐక్య వేదికగా సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన సదస్సును శుక్రవారం ఫిరంగిపురంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ కందుల రాము విచ్చేశారు. ఈ సందర్భంగా అధితి ఉపన్యసిస్తూ ప్రస్తుతం ఉన్న జీవన శైలిలో కొనసాగుతున్న బహుళ రకాల క్యాన్సర్ సమస్యలపై కూలంకషంగా దిశా నిర్దేశం చేసి సదస్సును మురిపింప చేశారు.ఇంతటి బహూత్తర కార్యక్రమంలో ఎఫ్ ఎఫ్ యంపీఏ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు, యామర్తి నాగేశ్వరరావు, ఎఫ్ ఎఫ్ యంపీఏ రాష్ట్ర ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల,జోనల్ సెక్రటరీ, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, టి . వెంకయ్య, మనోహర్,లతో పాటు 110 మంది, గ్రామీణ వైద్యులు తదితరలు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే చాలానా తప్పదు.

**- డిసిపి లక్ష్మీనారాయణ**



**పెనుగంచిప్రోలు - ఆగష్టు 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని ముళ్లపాడు అడ్డ రోడ్డు వద్ద శుక్రవారం రూరల్ డి సి పి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వెళ్తున్న వాహన దారులను ఆపి ప్రాణ రక్షణ ప్రాధాన్యత వివరించారు. అక్క డే స్టాల్ ఏర్పాటు చేసి హెల్మెట్లు కొనుగోలు చేయించారు. రెండో సారి హెల్మెట్ లేకుండా పట్టు బడితే భారీ చాలాన విధిస్తామని డీసీపీ హెచ్చరిం చారు. వాహన దారులు స్వచ్ఛందంగా స్పందించారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ. అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి శ్రావణ సారె సమర్పించిన మహిళలు



**పెనుగంచిప్రోలు - ఆగష్టు 14( వార్త ప్రభ )** పవిత్ర శ్రావణ మాసం సందర్భంగా శ్రీ తిరుపతమ్మ దేవస్థానంలో పెనుగంచిప్రోలు గ్రామ మహిళలు శుక్రవారం శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఘనంగా సారె సమర్పించారు,గ్రామానికి చెందిన వందలాది మంది మహిళలు పట్టుచీరలు, పసుపు, కుంకుమ, గాజులు, నైవేద్యాలతో కూడిన సారెను మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేకంగా బారులు తీరి ఆలయానికి తీసుకెళ్లారు, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది,మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు,గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు మహిళలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు గ్రామం మహిళా భక్తులు, ఆలయ అర్చకులు తదితరులుపాల్గొన్నారు,పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ‘మా ఉద్యోగాలు.. మా ప్రతిభ’..

**చంద్రగిరిలో డీఎస్సీ అభ్యర్థుల ఆత్మగౌరవ గర్జన**








**చంద్రగిరి:ఆగష్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు, అభ్యర్థులు చంద్రగిరిలో భారీగా ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నాగలమ్మ మలుపు నుంచి టవర్‌క్లాక్ వరకు సాగిన ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని డీఎస్సీ అభ్యర్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆయన తనయుడు పులివర్తి వినీల్‌తో పాటు కూటమి నాయకులు ర్యాలీకి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులు మాట్లాడుతూ తమ కష్టానికి, ప్రతిభకు అనుగుణంగా నిష్పక్షపాతంగా నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించామని తెలిపారు. తమ విజయాన్ని అవమానించేలా, డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేయడం వల్ల అభ్యర్థులు, వారి కుటుంబాలు మానసికంగా క్షోభకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని, సాధించిన విజయాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శించడం సరికాదని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీపై విషప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు కూడా చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల విషయంలో తీవ్ర నిరాశే మిగిలిందని, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీని నిర్వహించి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు.“మా కష్టం.. మా ప్రతిభ.. మా ఉద్యోగాలు. మమ్మల్ని అవమానిస్తే ఊరుకోం” అంటూ అభ్యర్థులు నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, పాఠాలు చెప్పే ఉపాధ్యాయులను రాజకీయ పావులుగా ఉపయోగించుకోవద్దని వైసీపీ నాయకులకు హితవు పలికారు. రాజకీయ ఆరోపణల కోసం తమ భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని కోరారు.చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి తమ కలను సాకారం చేసిందని అభ్యర్థులు తెలిపారు. డీఎస్సీ ఫలితాలపై అనుమానాలు ఉంటే ఆధారాలతో చర్చకు రావాలని, అసత్య ఆరోపణలతో నిరుద్యోగ యువతలో గందరగోళం సృష్టించవద్దని సూచించారు.ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువత, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొని తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తం చేశారు.భారీగా జరిగిన ఆత్మగౌరవ ర్యాలీ చంద్రగిరిలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## మంగినపూడి బీచ్ తీరంలో 63 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం పనుల పరిశీలన

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు పనుల పురోగతి పరిశీలన**



**మచిలీపట్నం ఆగష్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినాయక చవితి సందర్భంగా మంగినపూడి బీచ్ సాగర తీరంలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం పనులను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు.మహాగణపతి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడానికి ముందు మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా ఎస్పీ ఆర్. విద్యాసాగర్ నాయుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితరులతో కలిసి శుక్రవారం మంగినపూడి బీచ్ తీరాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న గణపతి విగ్రహ నిర్మాణ పనులను, పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారుఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర విగ్రహ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున విగ్రహం ఏర్పాటు ప్రాంతంలో భద్రతా ప్రమాణాలు పాటించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.63 అడుగుల ఎత్తైన మట్టి గణపతి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, అగ్నిమాపక తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ విగ్రహ నిర్మాణం, ఏర్పాటు ప్రాంతంలో నిర్మాణ భద్రత, భక్తుల రాకపోకలు, పారిశుధ్యం తదితర అంశాలను ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, భక్తుల రద్దీకి అనుగుణంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, క్యూ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై పోలీస్ శాఖ తరఫున చేపట్టనున్న ఏర్పాట్లను వివరించారు.మహాగణపతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ పరిశీలనలో బందరు ఆర్డీఓ కే సాంబశివరావు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెహర్ బాబా ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెట్టుబడి అంశాలపై అవగాహన పెంచుకోవాలి



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 14 :(వార్త ప్రభ ప్రతినిధి)** పెట్టుబడి అంశాలపై అవగాహన పెంచుకోవటం ద్వారా జీవితంలో మంచి భద్రత ఏర్పడుతుందని ప్రముఖ ఫైనాన్షియల్ సలహాదారు సిహెచ్ విజయకుమార్ అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో పెట్టుబడి అంశాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన విజయకుమార్ మాట్లాడుతూ పెట్టుబడి పెట్టే ముందుకు పలు అంశాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నష్టభయం, రాబడి మధ్య సంబంధం తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. షేర్ మార్కెట్‌పై ప్రాథమిక అవగాహన పెట్టుబడిదారుల హక్కులు తదితర అంశాలపై అప్రమత్తత అవసరమన్నారు. చిన్నవయస్సు నుంచి పెట్టుబడి జీవితంలో అలవాటుగా మారాలన్నారు. తద్వారా యువత ఆర్థిక స్వావలంభనను సాధించేందుకు అవకాశముంటుందన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు పెట్టుబడి సాధానాలు, అవకాశాల తదితర అంశాలపై పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కమిషనర్లు






**శ్రీసిటీ ఆగష్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖకు చెందిన 21 మంది ట్రెయినీ అసిస్టెంట్ కమిషనర్లు తమ అధ్యయనంలో భాగంగా శ్రీసిటీని సందర్శించారు. రాష్ట్ర పన్నుల విభాగం (జీఎస్టీ) జాయింట్ కమిషనర్ మురళీకృష్ణ నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ సాదర స్వాగతం పలికారు.శ్రీసిటీకి జాతీయ స్థాయి ప్రమాణాల కేంద్రంగా గుర్తింపు లభించడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి గర్వం వ్యక్తం చేశారు. తమ పారిశ్రామికవాడ అమలు విధానాన్ని అధికారులు, పాలనా నిపుణులు అధ్యయనం చేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. వారితో మా ప్రయాణం, అనుభవాలను పంచుకోవడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీసిటీ అభివృద్ధి ప్రస్థానం, ఎదుర్కొన్న సవాళ్లు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, ఇతర ప్రత్యేకతలపై శ్రీసిటీ అధికారులు వారికి సమగ్ర అవగాహన కల్పించారు. ‘మేక్ ఇన్ ఇండియా’, ‘ఆత్మనిర్భర్ భారత్’ కార్యక్రమాల్లో శ్రీసిటీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదేవిధంగా పన్నులు, ఎగుమతి సుంకాలు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా జాతీయ ఖజానాకు శ్రీసిటీ అందిస్తున్న గణనీయమైన సహకారాన్ని కూడా వివరించారు. శ్రీసిటీలోని సమగ్ర ప్రణాళిక, అద్భుత మౌలిక వసతులు, సుస్థిర అభివృద్ధి విధానాలను ట్రెయినీ అధికారులు ప్రశంసించారు. పట్టణ మరియు పారిశ్రామిక అభివృద్ధికి అనుసరించదగిన ఒక చక్కని నమూనాగా శ్రీసిటీని వారు అభివర్ణించారు.శ్రీసిటీ అధికారులతో చర్చల అనంతరం, ట్రైనీ అధికారుల బృందం స్థానిక వరుణ్ బెవరేజెస్ (పెప్సికో), బ్లూ స్టార్, బాల్ కార్పొరేషన్ పరిశ్రమల సందర్శించి, అక్కడ అంశాలను ఆరా తీసింది.

## దేశం కోసం త్యాగాలకు సిద్ధం

**ఉర్దూ అకాడమి చైర్మన్ ఫరూఖ్ షుబ్లీ**

**హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో జాతీయ జెండాలు పంపిణీ**



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 14(వార్తా ప్రభ ప్రతినిధి):** దేశం, ధర్మం కోసం ప్రాణ త్యాగాలకు సైతం ముస్లింలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఉర్దూ అకాడమి చైర్మన్ ఫరూఖ్ షుబ్లీ స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపల్లి పట్టణంలోని హాజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా ఆవరణలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ...దేశ రక్షణ, సమగ్రతకు ముస్లిం సమాజం కట్టుబడి ఉందన్నారు. భారతీయ ముస్లింగా ఈ దేశానికి చిన్న ఆపద వచ్చినా ముందు వరుసలో నిలిచి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. దేశం కోసం -- ధర్మం కోసం లక్ష్యంతో సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 65 నియోజకవర్గాల్లో లక్ష ఇళ్లకు జాతీయ జెండాలు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా మైలవరం నియోజకవర్గంలో ఐదు వేల ఇళ్లకు జాతీయ జెండాలు అందజేస్తున్నట్లు చెప్పారు.సూఫీ మత గురువు అల్తాఫ్ బాబా మాట్లాడుతూ 450 సంవత్సరాల చరిత్ర కలిగిన షా బుఖారి బాబా దర్గా ఆవరణలో హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలే దాని పతనానికి నాంది.

**మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యదర్శి ఉమామహేష్**



**జవహర్‌నగర్, ఆగష్టు 14:(వార్తా ప్రభ)**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఆ పార్టీ పతనానికి కారణమవుతాయని సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ విమర్శించారు.కాప్రా సీపీఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ నియంతృత్వ ధోరణితో విద్యార్థులు, యువకులు, కార్మికులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటోందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఉమామహేష్ హెచ్చరించారు. ప్రజలను చైతన్యపరిచేందుకు సీపీఐ దేశవ్యాప్తంగా ప్రచార యాత్రలు చేపట్టిందన్నారు.సెప్టెంబర్ 1న ‘చలో ఢిల్లీ’: మేడ్చల్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ తోటపల్లి శంకర్ మాట్లాడుతూ... జవహర్‌నగర్‌లో ఈ నెల 6 నుంచి 14 వరకు నిర్వహించిన వీధి వీధి పాదయాత్రలకు విశేష స్పందన లభించిందని తెలిపారు. కేంద్రంలో మార్పు కోరుతూ సెప్టెంబర్ 1న చేపడుతున్న ‘చలో ఢిల్లీ’ కార్యక్రమానికి జవహర్‌నగర్ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నర్సింలు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి. వెంకటాచారి, గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఏఐటీయూసీ కాప్రా మండల అధ్యక్షుడు ఏ. ఎల్లయ్య, యాప్రాల్ కార్యదర్శి వెంకటేష్, కిరణ్, కే. కురుమయ్య, సూర్యం, రాజు నాయక్, అంజయ్య, మాధవి, మల్లిక తదితరులుపాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే హేయమైన చర్య

## డిసిసి అధ్యక్షుడు బొర్రా కిరణ్



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14(వార్తా ప్రభ ప్రతినిధి):జిలేబ హాల్పానీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీ లో రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పై బీజేపీ, ఆర్ఎస్ఎస్ కొంతమంది మత చాందసవాదులు గంగాజలంతో "శుద్ధి" చేసిన ఉదంతం ను తీవ్రంగా ఖండించారు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్.బీజేపీ విభజన రాజకీయం,సామాజిక వివక్షకు పరాకాష్ఠరాజ్యాంగ విలువలను మంటగలుపుతున్న బీజేపీ–ఆరెస్సెస్ కూటమి ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ వేదికపై గంగాజలంతో శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, దీనిని సామాజిక వివక్షకు నిదర్శనం అని కిరణ్ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దళిత సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే, ఆయన ప్రసంగించిన వేదికను అపవిత్రంగా భావించి ఈ "శుద్ధీకరణ"కు పాల్పడ్డారని స్థానిక కాంగ్రెస్ కమిటీ నాయకులు ఈ సమావేశం లో ఆరోపించారు.ఇది పూర్తిగా రాజ్యాంగ విలువల ఉల్లంఘన అన్నారు. ఈ చర్య వెనుక బీజేపీ, ఆరెస్సెస్ శక్తుల హస్తం ఉందని, సమాజంలో కులాల పేరుతో విభజన తీసుకురావడమే వారి లక్ష్యమని ,హల్పానీ 'శుద్ధీకరణ'పై బొర్రా కిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు గొంది సురేష్, అక్కల నాగేంద్ర ప్రసాద్, రాగల రాము, పోతురాజు థామస్ పాల్,కంచర్ల నాగరాజు, రమేష్ మరియు భూక్యా కృష్ణ లు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో ఘనంగా తిరంగా ర్యాలీ




దమ్మాయిగూడ, ఆగస్టు 14:(వార్తా ప్రభ) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మాయిగూడలో జనసేన పార్టీ, విఎంఆర్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. రవి రాజ్ రాథోడ్, రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకిటి మల్లికార్జున రెడ్డి, వాకిటి సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, నాయకులు దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతోమంది మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని, మరెందరో తమ జీవితాలను దేశ సేవకు అంకితం చేశారని తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా నేటి యువత దేశ భవిష్యత్తును నిర్మించే శక్తిగా ముందుకు రావాలని, విద్య, క్రమశిక్షణ, సేవాభావం, నిజాయితీతో దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు.దేశభక్తి అనేది కేవలం జాతీయ పండుగలకే పరిమితం కాకుండా.. ప్రతి రోజూ దేశం పట్ల బాధ్యతగా వ్యవహరించడంలో కనిపించాలని రవి రాజ్ రాథోడ్ అన్నారు. యువత దేశం కోసం పనిచేయాలనే సంకల్పంతో ముందుకు సాగితే భారతదేశాన్ని మరింత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు 'వందే మాతరం', 'భారత్ మాతాకీ జై', 'జై హింద్' నినాదాలతో సందడి చేశారు. కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది.

## శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో విశేష పూజలు



హనుమాన్ జంక్షన్, ఆగస్టు 14(వార్తాప్రభ) బాపులపాడు మండలం రంగయ్యప్పారావు పేటలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శుక్రవారం గోదాదేవి తిరునక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష తిరుమంజన సేవ ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీమాన్ విష్ణు పాండ్యా ఆధ్వర్యంలో పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పన్నీరు తదితరాలతో అభిషేకం చేసి, అమ్మవారిని పట్టుచీరలు, పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఇదే సందర్భంగా కుమారి కొల్లిపర హర్షిత స్వామివారికి వెండి పాదుకలు, వెండి పళ్లెం సమర్పించారు. ఆమె తండ్రి కొల్లిపర కిషోర్ బాబు, నాయనమ్మ రత్నమాణిక్యం ఆలయ ప్రధాన అర్చకులకు వాటిని అందజేశారు. అనంతరం వెండి పాదుకలకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.ఆలయ పర్యవేక్షకులు పరుచూరి రామకృష్ణ, కమిటీ అధ్యక్షులు లింగం పిచ్చేశ్వరరావు, కోశాధికారి పరుచూరి సుబ్బయ్య, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. గోదాదేవి విగ్రహ సమర్పకులు కోటపాటి పిచ్చయ్య చౌదరి, జ్ఞానేశ్వరి దంపతుల సహకారాన్ని ఆలయ నిర్వాహకులు అభినందించారు



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు మాజీ చైర్మన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ భౌతిక కాయం కి ఘన నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు రాష్ట్ర బీసీ నేత భేరి రామచంద్ర యాదవ్ --- వార్తా ప్రభ, హైదరాబాద్

# కళ్లకు కనిపించి... మనసును కదిలించి..

**- ఫొటోగ్రఫీ పోటీల్లో ఆలోచనలు రేకెత్తించిన ఛాయాచిత్రాలు- అవార్డులకు ఎంపికైన 27 ఉత్తమ ఫొటోలు - విజేతలకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు**

**విజయవాడ, ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లాస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు పంపిన ఛాయాచిత్రాలు ప్రతిఒక్కరిలో ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని.. ప్రతి ఛాయాచిత్రం కళాత్మక సందేశాన్ని అందిస్తున్నాయని.. పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లలో నైపుణ్యాన్ని మరింత పెంచడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు ఏటా ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా... మొత్తం 221 ఛాయాచిత్రాల ఎంట్రీలుగా రాగా.. 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ సభ్యులు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కేటగిరీ 1 ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకంలో ప్రథమ బహుమతి వైవీవీ సత్యనారాయణ, ద్వితీయ బహుమతి ఎన్.కిశోర్, తృతీయ బహుమతి ఎం.ప్రశాంత్ సాధించగా యు.దుర్గారావు, పి.ప్రసాద్, వైవీ ఆనంద్, ఆర్‌వీ అప్పారావు, కె.తిరుపతయ్య, కేబీ నవీన్‌లు ప్రోత్సాహక బహుమతులు సాధించారు.కేటగిరీ 2 యువత, పీ4, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమంలో ప్రథమ బహుమతి జీఎన్ రావు, ద్వితీయ బహుమతి సీహెచ్ నారాయణరావు, తృతీయ బహుమతి ఎస్ఎస్ విజయబాబులు సాధించగా సీహెచ్ మస్తాన్, మణికంఠ, సీహెచ్ నారాయణరావు, బి.సతీష్ కుమార్, రాజేష్, బి.మరిడయ్యలు ప్రోత్సాహక బహుమతులు సాధించారన్నారు. అదేవిధంగా కేటగిరీ 3 ఉత్తమ న్యూస్‌పిక్చర్‌లో కేవీఎస్ గిరి, ద్వితీయ బహుమతి ఎ.రాజేంద్రప్రసాద్, తృతీయ బహుమతి దుర్గాప్రసాద్ సాధించగా ఎ.రామచంద్రరావు, కె.చక్రపాణి,



జి.మహేష్, బి.మరిడయ్య, ఎం.సంపత్ కుమార్, ఎస్.లక్ష్మీపవన్ ప్రోత్సాహక బహుమతులకు ఎంపికైనట్లు కలెక్టర్ ప్రకటించారు.విజేతలకు ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమంలో నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ఫొటోగ్రఫీ పోటీల్లో పారదర్శకంగా విజేతలను ఎంపికచేసిన న్యాయ నిర్ణేతలు డా. సీహెచ్‌వీఎస్‌వీ భాస్కరరావు, టి.శ్రీనివాస్‌రెడ్డి, కె.రవికుమార్, ఎస్.రామారావు, టి.నాగేశ్వరరావు, డా. రజియా షబీనాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరిరూ విజేతలేనని.. రాబోయే రోజుల్లో ఫొటో జర్నలిస్టులతో పాటు స్టూడియో ఫొటోగ్రాఫర్లు, ఔత్సాహిక అమెచ్యూర్ ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పెద్దఎత్తున పాల్గొనేలా ప్రోత్సహిస్తామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, జ్యూరీ సభ్యులు సీహెచ్ విజయభాస్కర్, టీఎస్‌రెడ్డి, కె.రవికుమార్, టి.నాగేశ్వరరావు, డా. రజియా షబీనాలతో పాటు డివిజనల్ పీఆర్‌వో కె.రవి, రిటైర్డ్ ఏవీఎస్ వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సన్నద్ధం

**● పతాకావిష్కరణలో పాల్గొననున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ● ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ● ఆకట్టుకున్న పోలీస్ బైక్ విన్యాసాలు, వివిధ శాఖల శకటాల ప్రదర్శన, డ్రమ్స్ ప్రదర్శన**





**విజయవాడ: ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ మాక్ రిహార్సల్స్‌ను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు పరిశీలించారు.పెరేడ్ వాహనంలో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ రిహార్సల్స్‌ను ఆసాంతం పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం, పోలీస్ బైక్ విన్యాసాలు, సిద్ధార్థ కళాశాల మహిళల డ్రమ్స్ ప్రదర్శన, పోలీస్ పెరేడ్, వందన స్వీకరణ, వివిధ ప్రభుత్వ శాఖల పెరేడ్ తదితర కార్యక్రమాలను వీక్షించారు.ప్రదర్శనల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత క్రమశిక్షణతో, ఆకట్టుకునే రీతిలో నిర్వహించేలా తుది ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్రస్థాయి వేడుకలను తలపించేలా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15న నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా శకటాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించే శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చెప్పారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ బైక్ విన్యాసాలు, డ్రమ్స్ ప్రదర్శనలు, వివిధ శాఖల పెరేడ్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని, ఐక్యతా భావాన్ని చాటాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, అతిథులు పోలీస్ అధికారులు, సిబ్బంది సూచనలను పాటించి సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భద్రతా చర్యలకు సంబంధించి పోలీసుల సూచనలను పాటించడం ద్వారా వేడుకలు సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యాన్ చంద్ర, డీసీపీ కె.జి.వి. సరిత, విజయవాడ ఆర్డీఓ వెన్నెల శీను, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు లో హర్ ఘర్ తిరంగా హోరు..!

**- త్రివర్ణ పతాకాలతో కదిలిన కూటమి సైన్యం.. దేశభక్తి నినాదాలతో మార్మోగిన రహదారులు..!**



**ఏలూరు, ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీ దేశభక్తి స్ఫూర్తిని చాటింది. వన్ టౌన్ పేరయ్య కోనేరు దగ్గర నుంచి పాత బస్టాండ్ నాలుగు రోడ్ల జంక్షన్ వరకు సాగిన ర్యాలీలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. దేశభక్తి నినాదాలతో పేరయ్య కోనేరు-- పాత బస్టాండ్ సెంటర్ ప్రధాన రహదారులు మార్మోగాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని, దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగడంతో ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. ర్యాలీకి స్థానిక ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభించింది. పలుచోట్ల ప్రజలు ర్యాలీని ఆసక్తిగా తిలకిస్తూ దేశభక్తి కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఏలూరు నగరంలో భారీ మానవహారం ర్యాలీ పాత బస్టాండ్ 4 రోడ్ల జంక్షన్‌కు చేరుకున్న అనంతరం భారీ మానవహారం నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రజలు ఒకే వరుసలో నిలిచి జాతీయ సమైక్యత, ఐక్యతా భావాన్ని చాటారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా బడేటి చంటి పిలుపునిచ్చారు.ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు యువతలో దేశభక్తి, జాతీయ భావాన్ని మరింత పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, సోదరభావాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కేవలం జెండా ఎగరవేయడం మాత్రమే కాదని.. దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యత, గౌరవం, దేశభక్తి భావాలను పెంపొందించే కార్యక్రమమని పేర్కొన్నారు..ఏపీఎస్ఆర్టీసీ జోన్ -2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు , బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ లు మాట్లాడుతూ భారతదేశ 14 కోట్లకు పైగా జనాభాతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉందన్నారు.. ఎంతోమంది మహనీయుల త్యాగాలు, పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని వారు పేర్కొన్నారు.. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం పండగ కాదని, దేశం కోసం, త్యాగం చేసిన మహనీయులను స్మరించుకునే పవిత్రమైన రోజు అని అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగా పిలుపుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తిని చాటుకోవాలని వారు పిలుపునిచ్చారు.. భారతదేశానికి యువతే అతి పెద్ద బలమని, ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్ ముందుకు సాగుతుందన్నారు.. రాబోయే రోజుల్లో వికసితభారత్ గా దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టే బాధ్యత యువతపై ఉందని తెలిపారు.. స్వాతంత్ర్యం సాధించేందుకు మన పూర్వీకులు చేసిన త్యాగాలను యువత తెలుసుకోవాలని దేశ స్వాతంత్ర్యాన్ని, కాపాడటంతో పాటు భారతదేశాన్ని మరింత శక్తివంతమైన అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని వారు కోరారు.. కుల మత ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మనమంతా భారతీయులం అనే భావనతో, ఐక్యత సోదర భావంతో ముందుకు సాగాలని అన్నారు.. హర్ ఘర్ తిరంగా ర్యాలీకి పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా వందేమాతరం, భారత్ మాతా కీ జై నినాదాలు చేస్తూ ముందుకు సాగారు..ఈ కార్యక్రమం లో కూటమి పార్టీల నాయకులు యూదా చైర్మన్ పెద్ది పోయిన శివప్రసాద్ , నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా, మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, బిజెపి నియోజవర్గ కన్వీనర్ గాదే రాంబాబు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మాజీ డిప్యూటీ మేయర్లు కర్రీ శ్రీనివాసరావు, వందనాల దుర్గ భవాని శ్రీనివాస్, జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, సరిది రాజేష్ , రెడ్డి గౌరీ శంకర్, ఎట్రించి ధర్మేంద్ర, కోయ సత్తిబాబు, పొలిమేర దాసు, బోండా రాము నాయుడు, బెజవాడ నాగభూషణం కుమార్, వాసా సాయి, కూనిశెట్టి మురళీ కృష్ణ, జగపతి మనోహర్ స్వామి, వేముల బాలు, మంగం శివ, కొండల ప్రసాద్ , మాజీ కార్పొరేటర్లు, కూటమి పార్టీల క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ ఇన్చార్జులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ




**పెనుగంచిప్రోలు - ఆగస్టు 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరియు పెనుగంచిప్రోలు పోలీస్ వారి సహకారంతో పెనుగంచిప్రోలు గ్రామంలో తిరంగా ర్యాలీ అతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి.ర్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు మరియు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు మరియు తపోవనం విద్యాలయం విద్యార్థులతో సుమారుగా 500 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొని కె.వి.ఆర్. బాయ్స్ హై స్కూల్ నుంచి పోలీస్ స్టేషన్ సెంటర్ వరకు భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు ఇస్తూ పిల్లలందరూ ఉత్సాహంగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎస్సై 2 నాగేశ్వరరావు మరియు ఇద్దరు కానిస్టేబుల్ వారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొ ని ఎటువంటి ఇబ్బంది పడ కుండా ర్యాలీ నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు స్వామి మరియు జిల్లా కార్యదర్శి కల్లూరి శ్రీవాణి, మండల ప్రధాన కార్యదర్శి కర్ల గోపి జయంత్, యువజన మోర్చా అధ్యక్షులు తేకాలపటి హేమంత్ మరియు జిల్లా నాయకులు అప్పారావు, రామారావు రేగండ్ల గోపాలరావు ఓ బి సి శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు. అలాగే హోర్బర్ తిరంగా భాగంగా స్కూల్ విద్యార్థులకు జాతీయ జెండాలు ఇచ్చి వాటిని వారి ఇళ్ల పైనా కట్టాలని చెప్పటం జరిగింది.అలాగే ఈ కార్యాక్రమని విజయవంతం చేసిన పోలీస్ బృందానికి మరియు పాఠశాల ఉప ద్యాయులకు విద్యార్డు లకు ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా తొలి శ్రావణ శుక్రవారం వేడుకలు...



గుడ్లవల్లేరు: **ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసిన వేద పండితులు పంచామత అభిషేకములు నిర్వహించారు. అనంతరం సహస్రనామ కుంకుమార్చనలతో పాటు శ్రీ అమ్మవారికి పంచహారతులు నక్షత్ర హారతి, పంచదీప హారతి, సింహ హారతి, నాగ హారతి, కుంభ హారతి, కర్పూర హారతులను నిర్వహించారు. అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే అమ్మవారి దేవస్థానంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దాతలు శేరీ దగ్గుమిల్లి వాస్తవ్యులు జన్ను శివ కుమార్, లక్ష్మీరాణి దంపతులు కుమారుడు కార్తికేయ, కుమార్తె దివిజచే అన్నప్రసాద వితరణ చేపట్టారు. దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్ పాల్గొన్నారు. అలాగే గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ అమ్మవారి భారీ విగ్రహానికి లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ ముప్పిరిశెట్టి ఉమాశంకర్, లక్ష్మీ రాజరాజేశ్వరీ దంపతులు ప్రత్యేక పూజలు ఒనరించారు.

# కనుల పండువగా దోకిపర్రులో తొలి శ్రావణ శుక్రవార విశేష పూజలు...





**గుడ్లవల్లేరు:ఆగస్టు 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా దోకిపర్రు మహాక్షేత్రం లోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ తదితర విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి పంచామృతాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరినీరు తదితర ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక అర్చనలు, నైవేద్యాలు సమర్పించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం కావడంతో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. కుంకుమ పూజలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. స్వామివారి అభిషేకం, ప్రత్యేక పూజలను దర్శించిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణ మాసంలో ప్రతి శుక్రవారం విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలలో విజయభేరి మోగించిన అనంతపూర్ జిల్లా జట్టు

- రన్నర్ గా అల్లూరి సీతారామరాజు జిల్లా
- ఫైనల్ లో 5-4 గోల్స్ తేడాతో విజయం

సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచిన అనంతపూర్ జిల్లా జట్టు



**మైలవరం టౌన్,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీల లో అనంతపూర్ జిల్లా జట్టు విజయభేరి మోగిం చింది. శుక్రవారం జరిగిన ఫైనల్స్ లో అనంతపూర్ జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాపై పెనాల్టీలలో 5-4 గోల్స్ తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ విజేత గా నిలిచింది. 2026-2027 సీజన్ సబ్ జూనియర్ బాయ్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాధిక చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణం లోని లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో నిర్వహించిన ఫుట్బాల్ టోర్నమెంట్ నందు మొత్తం 24 జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి.చివరి రోజు సెమీఫైనల్స్ నందు ఏఎస్ఆర్ జిల్లా జట్టు సత్య సాయి జిల్లా జట్టు పై1-0 గోల్స్ తేడాతో విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది.మరొక సెమీఫైనల్స్ లో కృష్ణ పై అనంతపూర్ జట్టు పెనాల్టీలలో 5-3 గోల్స్ తేడాతో విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది.ఫైనల్స్ లో అనంతపూర్ జిల్లా జట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా జట్టుపై పెనాల్టీలలో 5-4 విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది.తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్ లో సత్య సాయి జిల్లా కృష్ణ జిల్లా పై 1-0 గోల్స్ తేడా తో విజయం సాధించింది.

**విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు:** టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత కృష్ణప్రసాదు హాజర య్యారు.క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ లో దేశం గర్వించదగ్గ క్రీడాకారులు అవ్వాలని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరి స్తుందని తెలిపారు.క్రీడాకారులందరితో ఉత్సాహంగా గడిపారు.అనంతరం విజేతలకు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై శేషగిరి రావు, ట్రెజరర్ చక్రవర్తి, కోనసీమ జిల్లా కార్యదర్శి నీలాద్రి, కృష్ణ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి అనిల్, ఏలూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ జి.పవన్ కుమార్ ఇతర జిల్లాల ఫుట్బాల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సుల్తానగరం గొల్లపాలెంలో ఘనంగా రుద్రార్చన -- సిందూరార్చన



**మచిలీపట్నం,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో బందరు మండలం సుల్తానగరం గొల్లపాలెం గ్రామంలోని ఉమాసమేత సోమేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 10 గంటలకు రుద్రార్చన, సిందూరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 148 మంది మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహికంగా రుద్రార్చన, సిందూరార్చన నిర్వహించారు. కార్యక్రమంలో వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా దూళిపాల రామచంద్రమూర్తి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన సొంత సంక్షేమంతో పాటు సమాజం, దేశ సంక్షేమాన్ని కూడా కోరుకోవాలని అన్నారు. ఇందుకు దైవభక్తి, దేశభక్తి రెండూ ఎంతో అవసరమని పేర్కొన్నారు. దైవభక్తి మనిషిలో ధర్మబద్ధమైన జీవన విధానం, క్రమశిక్షణ, సేవాభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని అన్నారు. దేశభక్తి ప్రతి పౌరుడిలో దేశం పట్ల బాధ్యతను, సమాజం పట్ల కర్తవ్య భావనను పెంచుతుందని తెలిపారు. దైవభక్తి వ్యక్తిని ఉన్నత విలువల వైపు నడిపిస్తే, దేశభక్తి ఆ విలువలను సమాజ సేవకు అనుసంధానం చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలో దైవభక్తితో పాటు దేశభక్తి కూడా బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు రుద్రార్చన, సిందూరార్చన కార్యక్రమంలో 148 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు కుటుంబంలో ఆధ్యాత్మిక విలువలను, సంస్కృతి, సంప్రదాయాలను తదుపరి తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. సామూహిక పూజా కార్యక్రమాలు భక్తులను ఒకచోట చేర్చి సామాజిక ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు కార్యక్రమంలో దూళిపాల రాము జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, మట్ట మోహన నాంచారయ్య డొనేం అర్జునరావు కనుపర్తి నాగరాజు నల్లమోతు వెంకటేశ్వరరావు గొల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ మరియు జిల్లా ప్రభారి పి.వి.ఎస్. నాయుడు అభినందించారు. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న 148 మంది మహిళలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సనాతన ధర్మంపై భక్తి, ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు సమాజంలో దేశభక్తి, సేవాభావం, ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వారు తెలిపారు. ఆలయంలో దైవభక్తి -- హృదయంలో దేశభక్తి -- ఆచరణలో సేవాభావం అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# శ్రావణమాసం శోభ..

- వరలక్ష్మి దేవిగా కనకదుర్గమ్మ.
- లలితా పారాయణంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు..





**కిర్లంపూడి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం. మొదటి శ్రావణ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతాన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో ఆచరించారు. అమ్మవారి ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి విశేష పూజలు నిర్వహించారు. తామరాడ గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు ఆచరించారు. దేవరభట్ల రాజా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పప్పల గంగరాజు పెద్దిరెడ్డి పెద్ద రాంబాబు పలుకుల వెంకట పల్లారావు ఆకుల శ్రీను పప్పల రాజాబాబు భక్తులు రాక కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. అదే గ్రామానికి చెందిన తిరుమలనాధుని నాగ సూర్యవతి బృందం చే అమ్మవారికి లలితా పారాయణం నిర్వహించారు.

# ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఉదయభాస్కర్...

- 35 సంవత్సరాల విశిష్ట పోలీస్ సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు



**పెడన,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని గూడూరు గ్రామానికి చెందిన డి. ఉదయభాస్కర్, కర్నూలు రేంజ్ డి ఐ జి - 11ఏపీ ఎస్ పి బెటాలియన్స్‌గా సేవలందిస్తున్న ఆయనకు ప్రతిష్ఠాత్మక "ఇండియన్ పోలీస్ మెడల్" లభించింది. సుమారు 35 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి గౌరవం దక్కింది. 2026 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతి--గుంటూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా డి. ఉదయభాస్కర్ ఈ ప్రతిష్ఠాత్మక పతకాన్ని అందుకోనున్నారు. డి. ఉదయభాస్కర్ 1991లో ఆర్ ఎస్ ఐ గా పోలీస్ శాఖలో తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వివిధ హోదాల్లో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగారు. క్రమశిక్షణ, నిజాయితీ అంకితభావం, సమర్థవంతమైన విధి నిర్వహణను తన సేవా ధ్యేయంగా కొనసాగించారు. తన సుదీర్ఘ పోలీస్ సేవలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ సిబ్బంది సంక్షేమం, శిక్షణ, పరిపాలన, బెటాలియన్ నిర్వహణ తదితర విభాగాల్లో విశేష సేవలు అందించారు. విధి నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, సిబ్బందికి మార్గదర్శకత్వం అందించడం, సంస్థాగత క్రమశిక్షణను పెంపొందించడం వంటి అంశాల్లో నాయకత్వ ప్రతిభను ప్రదర్శించారు. ఆయన విశిష్ట సేవలకు ఇప్పటికే పలు పోలీస్ సేవా పతకాలు, పురస్కారాలు, ప్రశంసలు లభించగా, తాజాగా ఇండియన్ పోలీస్ మెడల్ లభించడం ఆయన 35 సంవత్సరాల అంకితభావంతో కూడిన సేవలకు మరింత గౌరవాన్ని తీసుకువచ్చింది. డి. ఉదయభాస్కర్‌కు ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి పురస్కారం లభించడం పట్ల కృష్ణా జిల్లా పోలీస్ అధికారులు ఏపీ ఎస్ పి అధికారులు, సిబ్బంది మరియు పలువురు ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆయన మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో రాణించి పోలీస్ శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.




















































Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## గౌరీశంకరస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** పట్టణంలోని గౌరీశంకర పురంలో వేంచేసియున్న గౌరీశంకరస్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకలు, మ్రొక్కుబడుల హుండీలను గురువారం సాయంత్రం లెక్కించారు. గత 4 నెలల 20 రోజుల కాలానికి గాను హుండీల ద్వారా మొత్తం రూ. 1,87,502/- ఆదాయం వచ్చినట్లు కార్య నిర్వాహణాధికారి కె.వి. గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ నెరుసు సుభాష్ చంద్రబోస్, సభ్యులు, మాతృశ్రీ మండలి సభ్యులు, భజన కోలాటం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్రేల గ్రామంలో ప్రారంభం కానున్న రీ సర్వే

-మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి





**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో జరిగిన రెవెన్యూ శాఖ గ్రామసభలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులతో పాటు గ్రామ టిడిపి అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు మండల కోశాధికారి జివిఆర్, పుట్రేల మారెమ్మ దేవాలయం చైర్మన్ తెర్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ దామోదర రెడ్డి, యూత్ నాయకుడు బెజవాడ నాని, సర్వేయర్ శంకరరావు, రీ సర్వే డిటి అర్చన, ఆర్ ఐ సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సోమవారం నుండి సర్వేనెంబర్ 1 నుండి రీసెర్వే జరుగుతుందని రైతన్నలందరూ అందుబాటులో ఉండాలని ఆమె తెలియజేశారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## జిల్లా మహిళా టిడిపి అధ్యక్షురాలును కలిసిన విస్సన్నపేట మండల పెద్దలు



**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధను రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కొర్లమండకే రాజా మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదెళ్ల నాగమణి, తెలుగు మహిళ విజయ పాల కేంద్రం డైరెక్టర్ నెక్కలపు వాణిశ్రీ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ ఆటోనగర్ లో జిల్లా టిడిపి కార్యాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో కలిసిన విసన్నపేట మండల టిడిపి పెద్దలు ప్రస్తుతం జిల్లా విజయ డైరీ డైరెక్టర్ గా సేవలందిస్తున్న వాణిశ్రీ కి చైర్మన్ పదవి ఇవ్వాలని విస్సన్నపేట మండలం టిడిపి పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని తెలియజేస్తూ టిడిపి జిల్లా అధ్యక్షురాలు అయిన అనురాధకు సిఫారసు చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు

## ఉల్లాసంగా ఉత్సాహంగా కె.వి.ఆర్ ఫ్రెషర్స్ డే పార్టీ



**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కె వి ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ స్పెషల్స్ డే పార్టీ ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రిబుల్ ఐటీ ఆదిశేషుడు చీఫ్ గెస్ట్ గా వచ్చారు. పువ్వు పుట్టగనే పరిమళించును అన్న చందంగా కె.వి.ఆర్ విద్యా సంస్థల ఖ్యాతిని నలు దిశల వ్యాప్తి చెందేందుకు విద్యార్థినీ విద్యార్థులు సాధించిన అత్యున్నత ర్యాంకులు బోధనా సిబ్బంది ఉత్తమ బోధన ప్రధాన కారణాలుగా నిలిచాయని కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ కె.వి.ఆర్ (కె వెంకటేశ్వరరావు ) అన్నారు. ఒక విజయం అనేది ఏ ఒక్కరి సొంతం కాదని ఈరోజు రాష్ట్రంలో గుర్తింపు తెచ్చే ర్యాంకులను సాధించడానికి సంయుక్త కృషిగా నేను భావిస్తున్నానని ఆయన చెప్పారు. రాబోయే కాలంలో మంచి ర్యాంకులు సాధించేందుకు కె.వి.ఆర్ విద్యా సంస్థల బ్రాండ్ ను పక్క రాష్ట్రాలకు సైతం పరిచయం చేసేందుకు కృషి చేద్దామన్నారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు

**అమరావతి,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## గుడివాడలో 'డ్రగ్స్ వద్దు బ్రో.. నో డ్రగ్స్' నినాదంతో భారీ అవగాహన ర్యాలీ

- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఈగల్ టీమ్, పోలీస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం..





**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** మాదకద్రవ్యాల మహమ్మారిపై గుడివాడలో సమరశంఖం మోగింది. డ్రగ్స్ వద్దు బ్రో.. నో డ్రగ్స్ అంటూ విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నినదించారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఈగల్ టీమ్, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గుడివాడ పురవీధుల్లో భారీ స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ముందుగా నిర్వహించిన అవగాహన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ డ్రగ్స్ ఒక మహమ్మారి అని, వాటి బారిన పడితే కుటుంబాలు, యువత భవిష్యత్ నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహితులు, పరిచయస్తులు ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిసినా.. వారి జీవితాన్ని కాపాడేందుకు ఈగల్ టీమ్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఈగల్ హెల్ప్‌లైన్ 1972 నంబర్‌ను పలికించారు. ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఇతర రాష్ట్రాల నుంచి మాదకద్రవ్యాలు రాష్ట్రంలోకి వచ్చే అవకాశాలను కూడా అడ్డుకుంటున్నామని చెప్పారు. ఈగల్ ఎస్పీ జీ. స్వరూప రాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాలను విక్రయించినా, రవాణా చేసినా కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద తీవ్రమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం బ్రహ్మకుమారి సంస్థ సభ్యురాలు శైలజ ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు, ప్రముఖులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం నుంచి డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ ప్రారంభమైంది. ముందుగా పోలీస్ బ్యాండ్, ఈగల్ టీమ్, పోలీస్ అధికారులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా.. వారి వెనుక హోమియోపతి కళాశాలతో పాటు వివిధ కళాశాలల విద్యార్థులు నో డ్రగ్స్.. సే నో టు డ్రగ్స్ అంటూ నినాదాలు చేస్తూ, ప్లకార్డులు పట్టుకొని భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, గుడివాడ డీఎస్పీ పాల శ్రీనివాస్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి నాయకులు దావులూరి సురేంద్రబాబు, సీఐలు శ్రీనివాస్, హనీష్, ఈగల్ సిఐ రవీంద్ర, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి, జిల్లాలోని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, హోమియో కళాశాల వైద్యులు, పట్టణంలోని వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## గుడివాడ అగ్నిమాపక శాఖకు అదనపు ఫైర్ ఇంజన్ మంజూరు

- డబుల్ యూనిట్ స్టేషన్‌గా ఉన్నా ఇప్పటివరకు ఒక్క వాహనమే.. ఇప్పుడు 2 వాహనాలు..

అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు కృషి, ఎమ్మెల్యే రాము చొరవతో ఫలితం..



**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** గుడివాడ అగ్నిమాపక శాఖ కార్యాలయానికి ప్రభుత్వం అదనపు ఫైర్ ఇంజన్‌ను మంజూరు చేసింది. డబుల్ యూనిట్ స్టేషన్‌గా ఉన్న గుడివాడ ఫైర్ స్టేషన్‌లో ఇప్పటివరకు ఒక్క వాహనం మాత్రమే అందుబాటులో ఉండగా, తాజాగా మరో వాహనం కేటాయించడంతో అగ్ని ప్రమాదాల సమయంలో తక్షణమే స్పందించే అవకాశం ఏర్పడింది. ఇటీవల గుడివాడలోని ఆర్కే కాంప్లెక్స్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం సమయంలో ఒక్క ఫైర్ ఇంజన్‌తోనే మంటలను అదుపులోకి తెచ్చేందుకు సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. అయితే మంటల తీవ్రత అధికంగా ఉండటంతో పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో గుడివాడ ఫైర్ స్టేషన్ అధికారులు సమీపంలోని హనుమాన్ జంక్షన్, కైకలూరు, పామర్రు అగ్నిమాపక కేంద్రాలకు సమాచారం అందించారు. ఆయా ప్రాంతాల నుంచి అదనపు వాహనాలు చేరేసరికి భారీగా ఆస్తి నష్టం జరిగింది. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. గుడివాడ ఫైర్ స్టేషన్‌లో మరో వాహనం అందుబాటులో ఉండి ఉంటే మంటలను వేగంగా అదుపులోకి తీసుకువచ్చే అవకాశం ఉండేదని గుర్తించారు. ఈ విషయాన్ని అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే రాము, గుడివాడకు అదనపు ఫైర్ ఇంజన్ మంజూరు చేయించేందుకు ప్రభుత్వ స్థాయిలో ప్రయత్నాలు ప్రారంభించారు. ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు చేసిన కృషి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీసుకున్న చొరవ ఫలితంగా గుడివాడ అగ్నిమాపక శాఖకు అదనపు వాహనం మంజూరైంది. నూతన వాహనాన్ని త్వరలోనే ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సమాచారం. గుడివాడ అగ్నిమాపక శాఖకు అదనపు వాహనం మంజూరు కావడానికి కృషి చేసిన అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులును, చొరవ తీసుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రామును పట్టణ ప్రముఖులు అభినందించారు. అదనపు వాహనం అందుబాటులోకి రావడంతో గుడివాడతో పాటు పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మరింత వేగంగా స్పందించే అవకాశం ఏర్పడనుంది.

## జేసీఐ గుడివాడ ఆధ్వర్యంలో "వికాస్ ఉత్సవ్" అంతర పాఠశాలల క్విజ్ పోటీలు

విజేతగా నిలిచిన విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులు..



**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** జేసీఐ గుడివాడ ఆధ్వర్యంలో "వికాస్ ఉత్సవ్" పేరుతో అంతర పాఠశాలల క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ ఎంఈఓ బి. బాలాజీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఇలాంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. జేసీఐ ఇండియా మాజీ జనరల్ లీగల్ కౌన్సెల్ జేసీ జీఎల్ఎన్వీ అప్పాజీ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. తమ 14, 15, 16 ఏళ్ల వయసులో నేర్చుకునే క్రమశిక్షణ, నైతిక విలువలు వారి భవిష్యత్ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుతాయో వివరిస్తూ, విద్యార్థులను ఉత్తేజపరిచారు. తీవ్ర పోటాపోటీగా సాగిన ఈ క్విజ్ పోటీలలో విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఉషోదయ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రన్నరప్‌గా, ఏజీకే హైస్కూల్ విద్యార్థులు సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. ఈ క్విజ్ సెషన్‌ను క్విజ్ మాస్టర్లు జేసీ జీఎస్ఎన్ వర్మ, జేసీ జీఎస్ఆర్ అరవింద్‌లు సమర్థవంతంగా నిర్వహించారు. విజేతలకు, పాల్గొన్న అందరు విద్యార్థులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. జేసీ లక్కీ, జేసీ కార్తీక్, జేసీ చిన్న వీరస్వామి, జేసీ సుబ్రహ్మణ్యం, జేసీ సుధీర్, జేసీ ఫిరోజ్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎనలేని సహకారం అందించారు. కార్యక్రమాన్ని జేసీఐ గుడివాడ అధ్యక్షులు జేఎఫ్ఏ షేక్ సలీం, కార్యదర్శి జేసీ వి. వంశీకిరణ్‌ల నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన జేసీఐ సభ్యులు, ఉపాధ్యాయులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీపీ ఓసి జనరల్ రిజర్వేషన్?



**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్ష స్థానం ఓసి రిజర్వేషన్ ఊహాగానాలు ఊపు అందుకోవటంతో కొత్త కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి అని సర్వత్ర వినిపిస్తుంది . ఓసి జనరల్ కేటగిరిలో ఒక యువ నాయకుని కుటుంబం నుండి ఒకరిని ఒకటవ సెగ్మెంట్ లో గెలిపించి ఎంపీపీ స్థానాన్ని అధిరోహింపచేయాలని ఆలోచన నడుస్తూ ఉంటే అదే పార్టీకి చెందిన ఒక మండల సీనియర్ నాయకులు తాను ఎంపీపీ ఆశావహులలో ఒకరిగా ఉన్నానని చెప్పినట్టు తెలుస్తోంది. అదే సమయంలో గతంలో గ్రామ పంచాయతీకి పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తి మండలంలో ఉన్న పరిచయాలతో గత అనుభవాలతో తానే సరైన అభ్యర్థిని చెప్పినట్టు అనుకుంటున్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న వైసిపి ఓటు బ్యాంకు ప్రభుత్వ వ్యతిరేక ఓటు తనకు రాజకీయాలకు అతీతంగా కొంత తనకు అనుకూలంగా ఉన్నట్లు ఇప్పటికే చాప కింద నీరులా తాను గ్రౌండ్ వర్క్ గత రెండు సంవత్సరాలుగా చేసుకుంటున్నానని గ్రామ గ్రామాన తాను రాజకీయాలకతీతంగా ఓటు బ్యాంకు పెంచుకుంటూ వచ్చానని పలు సామాజిక వర్గాల వారు తమకు హామీ ఇచ్చారని తమ కమ్మ సామాజిక వర్గంలో తాను సరైన అభ్యర్థిని అని వైసిపి రథసారథి వైఎస్ జగన్ మోహన రెడ్డి , జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు ఆశీస్సులు అందిస్తే మండలాధ్యక్షుడు పీఠాన్ని ఓటర్ దేవుళ్ళ ఆశీస్సులతో అధిరోహించి జన రంజక పాలన అందిస్తానని రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ గెలుపుకు వారధి కడతానని అంతరాంగికుల ద్వారా హామీ సిగ్నల్స్ పంపినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దివ్య ప్రతిష్టా ఉత్సవ మహోత్సవములు



**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దివ్య ప్రతిష్ట ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు దేవాలయ అభివృద్ధి కమిటీ మీడియా సమావేశంలో తెలియజేసింది. అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్న నగ్న సత్యాన్ని నిరూపించే గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారని గ్రామాన్ని పంటల్ని సముద్రంలో చేపలు పట్టే వాళ్లను కాపాడే తల్లి అని అంటురోగాలు కరువు లేకుండా చూసే దేవత అని అందరూ నమ్ముతారని ముత్యం లాంటి తెల్లగా స్వచ్ఛంగా ఉండే అమ్మ అందుకే ముత్యాలమ్మ అని పేరని అనాదిగా కోరిన కోరికలు తీర్చే గ్రామ దేవతగా తరతరాలుగా పలురూపాలలో అందరం కొలుస్తామని పెద్దలు తెలియజేశారు. స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర శ్రావణ శుక్ల విదియ ప్రభృతి శుక్ల చతుర్థి పర్యంతం శుక్రవారం నుండి ఆదివారం వరకు అమ్మవారి పూజ జరుగుతున్నాయని వారు చెప్పారు. ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యాలు మంగళ తోరణాలు ఎనిమిది గంటలకు గ్రామ పొలిమేర్లకు తల తోరణాలు కట్టుట ఉదయం 10 గంటలకు విఘ్నేశ్వర పూజతో ప్రారంభించిన పూజా కార్యక్రమాలు పుణ్యాహవాచనం పంచగవ్యప్రాసన రక్షాబంధనం దీక్షాధారణ గోపూజ అఖండ దీప స్థానం తీర్థ ప్రసాద వినియోగం తదితరాలు పూర్తి అయిన తర్వాత 11 గంటలకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం జరిగిందని సాయం సంధ్య వేళ యాగశాల ఆవాహన పంచ స్థాన ఆస్థాన అర్చనలు, అగ్ని మధనం అగ్ని ప్రతిష్టా హోమములు అనంతరం నీరాజన మంత్ర పుష్ప తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం పది గంటల యాభై నిమిషాలకు హస్తా నక్షత్ర యుక్త తులా లగ్నమందు దివ్య ప్రతిష్ట మహోత్సవమును నిర్వహిస్తామని తదనంతరం పూర్ణాహుతి అమ్మవారి అలంకరణ దర్శనం కుంభగో జ్వర దర్పణ దర్శనం తదుపరి ఉదయం 11 గంటలకు అన్న సంతర్పణ కార్యక్రమం జరగనున్నదని తెలియజేశారు. కావున భక్తులు యావన్మంది ప్రతి దినము పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు సేకరించి ధన ద్రవ్య వస్తు శక్తి రూపేనా సహకారాలు అందించి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కృపా కటాక్ష వీక్షణాలకు పాత్రులు కాగలరని భక్త బృందం మరియు దేవాలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది.

## నషాముక్తి భారత్‌కు వీరవల్లి విద్యార్థుల ప్రతిజ్ఞ

- 400 మంది విద్యార్థులతో నషాముక్తి భారత్ ప్రతిజ్ఞ





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, వీరవల్లి పాఠశాలలో శుక్రవారం ఉదయం నషాముక్తి భారత్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, బాలబాలికలు కలిసి మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది భారతీయులతో నిర్వహించిన నషాముక్తి భారత్ ప్రతిజ్ఞలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, మంచి నడవడికతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి. నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. నషాముక్తి భారత్ సందేశాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కొత్త రోడ్లను పాడు చేస్తే ఊరుకునేది లేదు: ఎమ్మెల్యే కొలికిపూడి



**తిరువూరు,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** ఫుల్ వీల్స్‌తో తిరిగే ట్రాక్టర్లకు చెక్ --- క్రిమినల్ కేసులు, బండి సీజ్, భారీ జరిమానాలు తప్పవని హెచ్చరిక ప్రజాధనంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన కొత్త రోడ్లను ధ్వంసం చేస్తే సహించేది లేదని తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు తీవ్రంగా హెచ్చరించారు. రోడ్లపై ఫుల్ వీల్స్‌తో దర్జాగా తిరుగుతున్న ట్రాక్టర్లకు అడ్డుకట్ట వేయాల్సిందేనని స్పష్టం చేశారు. తిరువూరు రోడ్లపై ఫుల్ వీల్స్‌తో వెళ్తున్న ఓ ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే స్వయంగా అడ్డుకున్నారు. ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మించిన రోడ్లను కొద్దిరోజుల్లోనే గుల్ల చేసేలా ట్రాక్టర్లను నడిపితే చూస్తూ ఊరుకోబోమన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం రోడ్లు నిర్మిస్తే వాటిని ధ్వంసం చేయడానికి ఎవరికీ హక్కు లేదు. నిబంధనలు ఉల్లంఘించి ఫుల్ వీల్స్‌తో రోడ్లపై తిరిగితే క్రిమినల్ కేసులు పెడతాం. వాహనాలు సీజ్ చేస్తాం. జరిమానాలు విధిస్తాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రోడ్లను కాపాడటం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. కొత్తగా నిర్మించిన రహదారులపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాధనం వృథా చేస్తే కఠిన చర్యలే – తిరువూరులో రోడ్ల రక్షణపై ఎమ్మెల్యే కొలికిపూడి కొరడా ఝుళిపించారు.

## లైన్స్ మెగా వైద్య శిబిరం విజయవంతం





**విస్సన్నపేట,ఆగష్టు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వేమిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు రకాల వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి సిజెడబ్ల్యు కె (జాన్) బాబు, కోశాధికారి జువ్వా అప్పారావు, లయన్ నెక్కళపు సుబ్బారావు, లయన్స్ సభ్యులు డాక్టర్ వీర్ల కిరణ్,బాబు రాజేంద్రప్రసాద్, ముంగా జయరాజు, నెక్కళపు సాంబశివరావు, రాయల పెద్దబాబు సూరా వెంకటరామయ్య, కుటుంబరావు ఎంపీటీసీ వి సత్యనారాయణ చారి ఆర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లపోతు అభి, పల్లపోతు శ్రీరామ్‌ల సహకారంతో స్థానిక నాగవరప్పాడు లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాలు, బ్యాండేజీలు, బ్యాడ్జీలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాజుల తాతారావు, పల్లపోతు అభి, పల్లపోతు శ్రీరామ్, స్కూల్ హెచ్ఎం అశ్విని, స్కూల్ టీచర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ,ఆగష్టు 14 (వార్తాప్రభ) :**